



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, సెప్టెంబరు 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత

దేశవ్యాప్తంగా అభివృద్ధి ఇక వేగవంతం

స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం

పేదలు, మధ్య తరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాలి

దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

పౌరులకు 'డబుల్ బొనాంజా' ఇచ్చామని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: తదుపరి తరం వస్తు సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలతో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం పుంజుకోనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా ఇది అతిపెద్ద, కీలకమైన అడుగు అని అభివర్ణించారు. దేశ సౌభాగ్యం కోసం స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచే అమల్లోకి రాబోతున్నాయని, నిత్యావసరాల ధరలు తగ్గుతాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. నవరాత్రులను పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'స్వదేశీ' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకుంటే దేశ ఆర్థిక ప్రగతికి నూతన బలం చేకూరుతుందని వెల్లడించారు. దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి దుకాణాన్నీ స్వదేశీ వస్తువులతో అలంకరించాలని పిలుపునిచ్చారు. రూ.12 లక్షల దాకా ఆదాయంపై ఇప్పటికే పన్ను మినహాయింపు ఇచ్చామని, ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చామని, ఈ రెండూ దేశ పౌరులకు 'డబుల్ బోనాంజా' అని స్పష్టంచేశారు. దీనివల్ల ఖర్చులు తగ్గి, డబ్బులు ఆదా చేయడం పెరుగుతుందని, తద్వారా ప్రజలు వారి కలలు నిజం చేసుకోవడానికి అవకాశం దక్కుతుందని వ్యాఖ్యానించారు. రెండు కీలక నిర్ణయాల వల్ల ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

### నాగరిక్ దేవో భవ

"మన దేశం స్వావలంబన సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి. తయారీ రంగాన్ని మరింతగా ప్రోత్సహించాలి. ప్రజలు 'మేన్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు విస్తృతంగా ఉపయోగించాలి. స్వదేశీ ఉత్పతుల కొనుగోలు, విక్రయం మన ధ్యేయం కావాలి. మన దేశంలో తయారైన వస్తువులు, సరుకులే వాడుకుంటున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకోవాలి. అప్పుడు మన దేశం ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది. నాగరిక్ దేవో భవ(ప్రజలే దేవుళ్లు) అనేదే మా విధానం. ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతోనే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఈ నిర్ణయంతో కీలకమైన నిత్యావసర వస్తువులు, సేవల ధరలు తగ్గుతాయి. నిర్మాణం, ఆరోగ్య రంగంలోనూ ఖర్చులు తగ్గిపోతాయి. సోమవారం నుంచి 'జీఎస్టీ సేవింగ్స్ ఫెస్టివల్'

(మిగతా 2వ పేజీలో)




## సొంతూళ్లకు పయనమైన హైదరాబాద్‌వాసులు

7,754 ప్రత్యేక బస్సులు నడపనున్న ఆర్టీసీ

హైదరాబాద్ నుంచి వందకు పైగా ప్రత్యేక రైళ్లు

వారం రోజుల పాటు కొనసాగనున్న రద్దీ

హైదరాబాద్: దసరా రద్దీ మొదలైంది. విద్యాసంస్థలు సెలవులు ప్రకటించడంతో నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో నగరం నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సులు, రైళ్లలో ఆదివారం ప్రయాణికుల రద్దీ పెరిగింది. మరో వారం రోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగనుంది. ఆర్టీసీ బస్సులు, రైళ్లతో పాటు ప్రైవేట్ బస్సులు, సొంత వాహనాల్లోనూ జనం పల్లెబాట పట్టారు. ప్రయాణికుల రద్దీకనుగుణంగా ఈసారి ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు రూపొందించింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల డిమాండ్ మేరకు 100 రైళ్లను అదనంగా నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీ మేరకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసి బెర్తుల సంఖ్యను పెంచనున్నట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్ రైళ్లన్నింటిలోనూ ఇప్పటికే వెయిటింగ్ లిస్ట్ వందల్లోకి చేరింది. దసరా, దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి వంటి

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రమంతా సౌభాగ్యంగా ఉండాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హనుమకొండ వేయిస్తంభాల గుడివద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుక

బతుకమ్మలను ఎత్తుకున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క



## శైలపుత్రి అమ్మవారు

నవరాత్రుల తొలి రోజున ఆరాధించబడే దుర్గాదేవి రూపమే శైలపుత్రి. గత జన్మలో సతీదేవిగా శివుని భార్యై, దక్షయజ్ఞంలో తన ప్రాణాలు అర్పించిన ఆమె, తరువాత హిమవాన్ పర్వతరాజు కుమార్తెగా పుట్టి "శైలపుత్రి" అయ్యారు. నవరాత్రి తొమ్మిది రోజులలో ప్రతి రోజూ దుర్గాదేవి ఒకో రూపంలో పూజించబడుతుందిభక్తుని ఆధ్యాత్మిక ప్రయాణాన్ని దశల వారీగా మార్గనిర్దేశం చేయడానికి. మొదటి రోజు శైలపుత్రి ఆరాధనతో భక్తికి స్థిరత్వం, ధైర్యం లభిస్తాయి. తెల్ల పుష్పాలు, పాలు సమర్పించి భక్తితో ప్రార్థించాలి.

మంత్రం: "ఓం దేవీ శైలపుత్ర్యై నమః"

ఆర్టిస్ట్: బద్దుల కృష్ణ సాయి యాదవ్



## ఎవరి జాగీరు కాదు.. ఆంక్షలు పెడితే మళ్లీ వస్తా: కవిత



## రాష్ట్రానికి మరో 2 వందేభారత్ రైళ్లు

చర్లపల్లి-నాందేడ్, నాంపల్లి-పుణె మధ్య సర్వీసులు

మంజూరు చేసిన రైల్వే బోర్డు..త్వరలో ప్రారంభం

# ఊపిరి ఉన్నంతవరకు సగర జాతి కోసం పనిచేస్తా!

- "ధన బలం" జన బలం"వైపే ప్రధాన రాజకీయ పార్టీలు
- సామాజిక సమానత్వం రావాలంటే సగరులను బిసి ఎ లో చేర్చాలి
- లక్షలాది జనాభా ఉన్న మా సగరులకు కార్పొరేషన్ ఎందుకు ఏర్పాటు చేయరు?
- తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర



(యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత తన జాతి హక్కుల సాధనకోసం పోరాటం చేయాలనే సంకల్పంతో సగర సంఘం నాయకునిగా పని చెయ్యడానికి ముందుకు వచ్చానని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు సేవలు అందించి తెలంగాణ రాష్ట్రంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నేడు రెండవ సారి కొనసాగుతున్నానని" ఒక రాష్ట్రం" ఒకే సంఘం" అనే నినాదంతో బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడ్డానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా తాను తన కమిటీ చేసిన సేవలకు నా సంఘం, నా కుల పెద్దలు గుర్తించి నన్ను రెండవసారి ఎన్నుకున్నారని తెలిపారు. జర్నలిస్టుగా 25 సంవత్సరాలుగా పనిచేశానని, ఒక సందర్భంలో సమ సమాజ నిర్మాణంలో కుల సంఘాలకు తావు లేదనే భావనలో తాను ఉండేవాడినని తెలిపారు. కానీ అట్టడుగు స్థాయిలో ఉన్నటువంటి మా సగర జాతి రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటును చూసి నా కులాన్ని బలోపేతం చేయడంలో కృషి చేయాలని ఉద్దేశంతో సగర సంఘం నాయకుడిగా సంఘాన్ని బలోపేతానికి కృషి చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. శ్రీరాముని వారసులముగా, భగీరథ వంశం, సగర చక్రవర్తి వంశీలం చరిత్ర చూస్తే మాకు ఎంతో గొప్ప పేరు ఉంది కానీ మా సగర జాతి పరిస్థితి చూస్తే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా దయనీయ పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నా సగరులను బీసీ 'డి' లో కలిపారని, పక్కనున్నటువంటి కర్ణాటకలో బీసీ,ఎ లో, మహారాష్ట్రలో ఎస్టీ లో, ఒరిస్సాలో సంచార జాతులలో ఉన్నామని, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మమ్మల్ని బిసి డి లో కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా సగర విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే రిజర్వేషన్ పై మాకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కూలి పనులు చేసుకునే మాకు మా కులానికి విద్యలో రిజర్వేషన్ పరంగా వెనకంజలో నెట్టేస్తున్నారని అన్నారు. జాతి ఔన్నత్యం కోసం, చైతన్యం కోసం రాబోయే తరానికైనా ఉపయోగపడాలని ఒక సంకల్పంతో సగర జాతి నాయకుడిగా నా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నానని తెలిపారు. సగర కులమానికి చెందిన రాజకీయ నాయకులు అన్ని పార్టీల్లో కొనసాగుతున్నారు కానీ ఏ పార్టీ కూడా మా సగరులకు ప్రజా ప్రతినిధిగా అవకాశం ఇవ్వలేదని తెలిపారు. నేడు ఉన్న రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం "ధన బలం" జనబలం "ఉన్న వారికే అవకాశాలు కల్పిస్తున్నాయని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రంలో సగరులకు ఫెడరేషన్ అడ్మినిస్ట్రేషన్ ఉందని, దానికి అనుకూలంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ లో సగర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ గా ఏర్పాటు చేసి ఫెడరేషన్ చైర్మన్ నియమించడం జరిగిందని కానీ తెలంగాణలో సగరులకు దాదాపుగా 8 లక్షల జనాభా ఉన్న మా సగరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయలేకపోతున్నారని అన్నారు.

సగరులు నిర్మాణరంగము పై ఆధారపడ్డవాళ్లం మా పూర్వీకుల శ్రమ నుంచి మా సగరుల శ్రమను గుర్తించి నిర్మాణ సంస్థలో మా సగరుల పాత్ర కీలకంగా ఉందని, అసెంబ్లీ నుంచి పార్లమెంటు వరకు ఎన్నో భగీరథ ట్యాంకులు నుంచి భవన నిర్మాణాలు రోడ్లు అన్ని రంగాల్లో మా సగరులే నిర్మాణంలో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణరంగం నిధులను బడ్జెట్లో నిర్మాణ కార్మికుల కోసం మా సగరులకు అవకాశం కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.

# వనస్థలిపురం సగర సంఘం అధ్యక్షుడిగా మెడల్ ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక!

### ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది రామ్మోహన్ సాగర్ ఎన్నిక!





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సగర సంఘం భవన్ లో జరిగిన సగర సంఘం ఎలక్షన్ లో ఎన్నికల అధికారి వెంకట్రావు, సహాయ ఎన్నికల అధికారి రంగారావు, మాజీ అధ్యక్షులు తిరుమల సాగర్, ప్రధాన కార్యదర్శి చిలుక చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ కమిటీ సమావేశంలో మోడల్ ఆంజనేయులు సాగర్ వనస్థలిపురం సగర సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది రామ్మోహన్ సాగర్, కోశాధికారిగా గుబ్బూరు ఆంజనేయులు ఎన్నుకున్నారు, వనస్థలిపురం సగర సంఘం నూతన కమిటీకి సగర సంగం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కొండయ్య సాగర్, శేష సాగర్, బిక్షపతి సాగర్, వేముల లక్ష్మయ్య సాగర్, గుంటి రవీందర్ సాగర్, యాదయ్య సాగర్, సిహెచ్ అరుణ్ కుమార్ మాజీ కోశాధికారి, అత్తినారపు శ్రీనివాసులు, భాను సాగర్ ఇతర సగర సంఘం నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 'హెచ్1బీ'ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించండి



## ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్: హెచ్1బీ వీసాల వార్షిక రుసుమును లక్ష డాలర్ల (రూ. 88 లక్షలు)కు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్ నిర్ణయం అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న తెలుగు టెక్ నిపుణులు సహా అక్కడి భారతీయ వృత్తి నిపుణులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్%–%అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల చరిత్రలో ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు దశాబ్దాలుగా తోడ్పడుతున్న భారతీయ టెక్ నిపుణుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించకపోతే భారతీయ నిపుణులు ఊహించని కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ తిరుమల నగర్ కాలనీకి చెందిన నారాయణ గౌడ్ నిమ్స్ ఆస్పత్రిలో డాక్టర్ల సలహా మేరకు గుండె ఆపరేషన్ చేయాలన్నారు. ఆపరేషన్ కొరకు 2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎల్ ఓ సీ ని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ సాంక్షన్ చేయించిన చెక్కును ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.. ఈసందర్భంగా పేదల ప్రజల ఆపత్కాలంలో ఆదుకునే నాయకురాలు సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో , మీర్ పేట్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్, జట్టావత్ శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు.



# హయత్ నగర్ శ్రీనివాస కాలనీ లో రంగురంగుల పూలతో ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ఉత్సవం!

### చిరుజల్లుల వర్షంలో ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు!

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, కురుస్తున్న చిరుజల్లుల వర్షంలో ఆనందంగా బతుకమ్మ పాటలు పాడుతూ నాట్యం చేస్తూ ఎంగిలి పూల బతుకమ్మకు పండుగ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, శ్రీ శ్రీనివాస కాలనీలో ఇంటింటా పండుగల ప్రకృతి ఆరాధన, భూమి, మీరు, చెట్లు, పువ్వులు మరియు మానవుల మధ్య ఉన్న అనుబంధాన్ని జరుపుకునే పండుగల ఈ మహిళల ద్వారా జరుపుకునే స్త్రీల జీవత్వాన్ని, పుణ్యాన్ని వారి పోషక స్వభావాన్ని గుర్తిస్తుంది అని తెలిపేలా బతుకమ్మ పండుగను ఘనంగా వ్యవహరించారు

# 25న అల్పపీడనం

### తదుపరి 24 గంటల్లో బలపడి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం

### రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు



హైదరాబాద్: తూర్పు మధ్య బంగాళాఖాతం..దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఈ నెల 25న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది క్రమంగా బలపడి 24 గంటుల తర్వాత పశ్చిమ వాయవ్య దిశలో కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో వాయుగుండంగా మారొచ్చు. ఇది దక్షిణ ఒడిశా, ఉత్త రాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27వ తేదీ ఉదయంకల్లా తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్ల డించింది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు కొనసా గుతుంది. ఈశాన్య ఉత్తరప్రదేశ్, సమీప బిహార్ ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం పశ్చిమ విదర్భ వరకు కొనసా గుతుంది. వీటి ప్రభావంతో రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**25 శాతం అధిక వర్షపాతం**

ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్ సంతృప్తికర వర్షాలనే నమోదు చేసింది. నైరుతి సీజన్‌లో ఈనెల 21వ తేదీ నాటికి 69.78 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 87.44 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే 25% అధికంగా నమోదైనట్టు రాష్ట్ర ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

- నైరుతి సీజన్‌లో ఇప్పటివరకు మెదక్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, 18 జిల్లాల్లో అధిక వర్షపాతం, 11 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.
- మండలాల వారీగా పరిశీలిస్తే... 103 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 272 మండలాల్లో అధిక వర్షపాతం, 2,333 మండలాల్లో సాధారణ వర్షపాతం, 13 మండలాల్లో మాత్రం లోటు వర్షపాతం నమోదైంది.

ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే పంజాబ్, రాజస్తాన్ రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో రుతుపవనాల ఉపసంహరణ పూర్తయ్యింది. ఈ సమయంలో రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండడంతో వానలు సైతం భారీగా నమోదయ్యే అవకాశముంది. ఈ నెల 25న తూర్పుమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండడంతో రాష్ట్రంలోనూ భారీ వర్షాల నమోదుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

- చేనేత కార్మికుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే.. చేనేత కార్మికులను ఆదుకోవాలి
- తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : స్వాతంత్ర సమరయోధుడు ,బడుగు బలహీన వర్గాల పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో చేనేత వృత్తి రక్షణ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టిన నాడే వారికి నిజమైన నివాళి అని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దండెంపల్లి సత్తయ్య అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పాలకేంద్రం దగ్గర గల ఆయన విగ్రహానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని నాడు తెలంగాణ పోరాటంలో మంత్రి పదవి కి రాజీనామా చేసిన మహా నాయకుడు అని కొనియాడారు ఆయన స్ఫూర్తితో నేడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత వృత్తిరక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు . చేనేత భరోసా రుణమాఫీ ప్రకటించి సంవత్సరం పూర్తయిన అమలు చేయలేదని అన్నారు వస్త్రాల నిలువలు పేరకపోయి పని లేక కూలి గిట్టుబాటుగాక ఈ 10 రోజుల కాలంలోనే నలుగురు చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు గట్టుప్పల్ యాదమ్మ, చండూరులో చిలుకూరు మల్లేష్, పుట్టపాకలో పానుగంటి క్రాంతి, వెల్లంకిలో రవ్వ ఇస్తారి,లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా, ఇందిరమ్మ ఇండ్లు అంత్యోదయ కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా జీవిత కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు .రుణమాఫీ వెంటనే లక్ష రూపాయలు ప్రకటించిన విధంగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఆరోగ్య బీమా పథకం చేనేత కార్మికులందరికీ వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, మహిళా కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, సంఘ సభ్యులు వనం రాములు బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, గంజి బిక్షమయ్య ,పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పసునూరి యోగానందం, సురపల్లి భద్రయ్య, గంజి రాజేష్, మిరియాల నాగరాజు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

**బాపూజీ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి.. ప్రాంతమా పదవ అంటే.. ప్రాంతానికే ప్రాధాన్యమన్నారు**

**జాతిపితగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపారు.. దశాబ్దాల పోరాటానికి ..నిలువెత్తు నిదర్శనం**

**తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది బాపూజీ యే: మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21 : తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు. 90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేశారు. నిజం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకార ఉద్యమం,1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. బాపూజీ నికార్సైన గాంధేయవాది అని, కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజాం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కీ ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు. ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీ గా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పోపా సంఘం దాసరి రామస్వామి, మండల బాధ్యులు గాజేంగి అశోక్, యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల రమేష్, వాసం దిలీప్,గుట్ట సత్యనారాయణ,భూమేశ్వర్,రాజేశం,మచ్చ శేఖర్ లక్ష్మీనారాయణ, మధు,సింగని శ్యాం,మాచర్ల మారుతి, ఆనందం, అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి కృష్ణయ్యసాగర్ పంచదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మొగిలి వారి బంధుమిత్రులు

**కృష్ణయ్య సాగర్ సేవలను యాచారం గాండ్ల గూడెం మర్చిపోదు.. సగర సంఘం నాయకులు గంట రాములు సాగర్**



యాచారం వార్త మిర్రర్ ప్రతినిధి యాచారం గాండ్లగూడం వాస్తవ్యులు మొగిలి కృష్ణయ్య సాగర్ పంచ దిన కర్మ కార్యక్రమాన్ని సోదరులు మొగిలి జంగయ్య సాగర్, లక్ష్మణ్ సాగర్, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మొగిలి కృష్ణయ్య సాగర్ సమాధి వద్ద పువ్వులు, పండ్లు, అలంకరించి సాంప్రదాయబద్ధంగా, మొగిలి కృష్ణయ్య సాగర్ నచ్చిన పదార్థాలను సమర్పించి పంచ దిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మొగిలి వారి బంధుమిత్రులు పాల్గొన్నారు అనంతరం కుల సాంప్రదాయబద్ధంగా విందు భోజనాలు ఏర్పాటు చేసి పలువురు బంధుమిత్రులు కృష్ణయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు గంటా రాములు సాగర్, కుటుంబ సభ్యులు, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, వీర పట్నం హరిదాస్ ,గంట శివసాగర్, గంట శ్రీను, గంట సాయి సాగర్, తదితర బంధుమిత్రులు, గాండ్ల గూడెం ప్రజలు పాల్గొని మొగిలి కృష్ణయ్య సాగర్ పంచ దిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు



## ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఉదారత.. సొంత నిధులతో రోడ్డుకి మరమ్మతులు

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 21 : వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వాలు నాయకులు మారిన జకినాలపల్లి గ్రామ పంచాయతీ లో భాగమైన తండాల పరిస్థితి మాత్రం మారలేదు. మట్ట0 తండా నుంచి అమ్మ పల్లి తండా వరకు మట్టి రోడ్డు రహదారి గుంతలు మయంగా మారింది. ఈ మార్గంలో ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.అయినప్పటికీ గోతులు నేతల కళ్లకు కనిపించలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ మరింత అధ్వానంగా మారాయి. పరిస్థితిని చూసిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి స్పందించారు. సొంత స్పందించి సొంత నిధులతో రోడ్డు పై ఉన్న గుంతలను మట్టి తో పూడ్చారు. అద్వానంగా ఉన్న రోడ్లను మరమ్మతులు చేయడంతో వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి పదవి లేకుండా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జనార్ధన్ రెడ్డి నీ జననాయకుడు అంటూ, ప్రజలు పండ ప్రజలు తాండ ప్రజలు ఆయన కీర్తిని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి కి ఎప్పుడు రుణపడి ఉంటామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.





## హయత్ నగర్ గౌతమి స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా టైగర్స్ కుంగ్ పూ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు

**పోటీల్లో పాల్గొన్న 60 మంది**

**విద్యార్థిని విద్యార్థులు అందుకున్న ప్రశంస పత్రాలు**

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిరంగారెడ్డి జిల్లా హయత్ నగర్,సాయి నగర్ కాలనీ గౌతమి స్కూల్ గ్రౌండ్ లో టైగర్స్ కుంగ్- ఫు అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్టును ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ యొక్క బెల్టు గ్రేడింగ్ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 60మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని బెల్ట్ మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ మామిడాల శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ప్రస్తుత సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులకు పటిష్టంగా ఉండాలంటే చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ విద్యలు అవసరమని వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం ఆత్మరక్షణ మరియు క్రమ శిక్షణ , శరీరం దృఢత్వం మంచి మేధస్సు గుండె ధైర్యం ఎవరైనా మన పైన దాడి చేసినప్పుడు తమకు తమ్ము రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఎం శివ గౌడ్ వి .అనిల్ ,క్రాంతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## గంజాయి అమ్ముతూ పట్టుపడ్డ ఒరిస్సా యువకుడు

**::: ఎస్సై మాధవరెడ్డి**




కల్వకుర్తి సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని మైసమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతూ పట్టుపడ్డ ఒరిస్సా యువకుడు ఎస్సై మాధవరెడ్డి వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్విన్ కుమార్ సాహూ కాటన్ మిల్లులో పనిచేస్తున్నాడు, ఇతనికి గంజాయి తాగే అలవాటు ఉందని ఒరిస్సా రాష్ట్రం నుండి ఇక్కడికి వచ్చేప్పుడు తన వెంట గంజాయి తీసుకొని వచ్చి అవసరం ఉన్నవారికి గంజాయి అమ్ముతూ ఉండేవాడని అదే క్రమంలో శనివర0 మైసమ్మ గుడి దగ్గర గంజాయి అమ్ముతున్నాడని సమాచారం మేరకు పట్టుకొని అతని దగ్గర నుండి 37 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని అతని అదే రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని తెలిపారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు ఉపాధి కిట్లు అందజేత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుండి ఉచితంగా ఉపాధి కిట్లును విశ్వకర్మ యోజన నియోజకవర్గ కో కన్వీనర్ చిల్లంచర్ల అభి ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువతకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను ప్రవేశపెట్టడం జరిగిందని యువతకు స్వయం ఉపాధి లక్ష్యంగా ఎందరో యువతకు తోడ్పాటును అందిస్తుందని ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు ఉచిత కిట్లు అందుకున్న వారిలో కిరణ్ రాజ్, ఆవుల నరేష్, శ్రీకాంత్ మాతంగి అనిల్, నవీన్ ఉన్నారు

# ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ మహత్తర వర్గ పోరాటం.. మతం రంగు పూయడం అక్రమం

### సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్



మిర్యాలగూడ , సెప్టెంబర్ 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిర్యాలగూడ సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం విమోచనా- విలీనమా అన్న చర్చ నడుస్తున్న పరిస్థితి ని మనం గమనిస్తున్నారని చరిత్రను వక్రీకరించి నేటి తరాన్ని మతం మత్తులో ఉంచే దూర్మార్గ ఎజెండాను బీజేపీ ముందుకి తెస్తున్నదని సెప్టెంబర్ 17 విద్రోహ దినం అంటున్న ప్రజలు ఎవరు దానిని పట్టించుకోవడం లేదు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిరంకుశ నిజాం ప్రభుత్వం లో దొరలు, జాగిర్దారులు ప్రజలపై తీవ్రమైన పన్నులు వేస్తూ దొరల గడీలలో పేదలతో వెట్టి చేయించుకుని రైతాంగం పేద ప్రజలు భూస్వామ్య దోపిడీ నుంచి జమీందారీ అణిచివేత నుంచి విముక్తి గావించిన మహత్తర పోరాటాన్ని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించి నడిపిందని, పోరాటం ద్వారా 3,000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని, తెలంగాణ సాయుధ రై తాంగ పోరాటానికి బిజెపికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా మొదలైన పోరాటం రైతాంగపోరాటంగా మారింది. పటేల్ సైన్యాలు మాత్రం భూములను మళ్లీ భూ స్వాములకు అప్పగించి వారి పంచన చేరాయి. చివరికి నెహ్రూ ప్రభుత్వం భూ సంస్కరణలను అమలు చేస్తామన్నారు. రక్షిత కౌలుదారి చట్టం తెచ్చారు. కానీ అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదు. దోపిడి విధానం నాటికి నేటికి రూపు మార్చుకుంటున్నదే తప్ప రద్దు కాలేదన్నారు . బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల పేరుతో మతకలహాలు సృష్టించడానికి చరిత్రని తప్పుదారి పట్టించి రాబోయే తరాలకు తెలంగాణ మహత్తర పోరాటాన్ని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేయడానికి పూనుకున్నదన్నారు. ఆనాడు తెలంగాణ నిజాం ప్రభుత్వంలో మహిళలను గౌరవించే సంస్కృతి లేదని, ఈ నాడు మణిపూర్ లో మహిళలను బట్టలు ఉడ తీసి ఊరేగించిన పరిస్థితి బీజేపీ ప్రభుత్వ హయాంలో చూస్తున్నామన్నారు. జీఎస్టీ పేరుతో అన్ని వస్తువులపై విపరీతంగా టాక్స్ లు వేస్తున్నారని, కార్మిక హక్కులను కాలరాసిన కేంద్ర ప్రభుత్వాన్ని అపహాస్యం చేసే విధంగా ఎవరు మాట్లాడితే వారిని జైల్లో పెట్టడం చేస్తున్నదని, 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిన ప్రభుత్వం ఈరోజు చేస్తున్నది ఏంటని అదే అణిచవేత అదే నిరంకుశత్వం నేడు చేస్తున్నది బిజెపి ప్రభుత్వం కాదా అని అన్నారు. చరిత్రను వక్రీకరిస్తే పుట్టగతులు లేకుండా అవుతాయని, ప్రజలకు వాస్తవాలు తెలపాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, సభ్యులు నీరజ, సీతారాములు,, రామాచారి, ఎస్కె.గౌస్, బిక్కన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై నిందలు అర్ధరహితం?

## బ్లాక్ మార్కెట్లో యూరియా అమ్మకాలు జరిగితే దమ్ముంటే విచారణకు రావాలి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏ రైతు బ్లాక్ మార్కెట్ లో కొన్నారో దమ్ముంటే విచారణకు రావాలని, నిరూపించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డికి సవాల్ చేశారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ పై వర్షిత్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారం, అర్ధరహితమని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ యూరియా అక్రమ విక్రయాల హబ్ అనని 200 కోట్లు అర్జించారని ఎన్ని లారీలు అమ్మితే అన్ని కోట్లు అవుతాయని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి వాగన్ యూరియా తరలించారని మాజీ మంత్రి కె. జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేశారని బిజెపి నేత ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. ఆరోపణలు చేసే నేత దమ్ముంటే యూరియా తీసుకోచ్చి రైతులకు ఎందుకివ్వలెదన్నారు. రైతు క్షేమమే ధ్యేయంగా బిఎల్ఆర్ పని చేస్తున్నారన్నారు. ఎంపిటీసి ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపిదే యూరియా అలాట్ చేయించలేకపోయారు, పైగా యూరియా డబ్బు వెచ్చించిన వారిపై నిందలు వేయడం తగదన్నారు. రాజకీయ లబ్ది కోసమే ఆరోపణలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గం ప్రజలు తగు రీతిలో బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో సీనియిర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పగిడి రాంలింగయ్య, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, గోదాల్ జానకిరాంరెడ్డి, గంధం రామకృష్ణ, పైడిమర్రి నర్సింహ రావు, రమేష్ నాయక్, షేక్ అజ్హారుద్దీన్, సికిందర్, లక్ష్మణ్లున్నారు.

# సప్తమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకిసేవ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21 ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం అమావాస్య పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, సత్యనారాయణ – మాధవి, సత్య నారయణ, సురేష్, సుజాత, చైతన్య, భవాని, నిర్మల, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 21 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు. వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు. అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది... మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే ని%స్త్ర%ర్వహించిన 8 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 5789 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1248 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్. మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వినర్సింహగౌడ్. మెదుగాల రమేష్ గౌడ్, బొంగు జంగయ్యగౌడ్,బొబ్బిళ్ళ మురళి, బక్క శ్రీనాథ్, మలిగే మల్లేష్,కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# మిర్యాలగూడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మిర్యాలగూడ , సెప్టెంబర్:- 21 (వార్త మిర్రర్) దసరా ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మహిళలకు మాత్రమే ప్రత్యేక పండుగ బతుకమ్మ. ఆనందోత్సాహాల నడుమ మహిళలు ఆడి పాడు కునే ఎంగిలి పూవు బతుకమ్మను ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో అందమైన బతుకమ్మలు పేర్చిన మహిళలు తమ కళాత్మకత చాటుకున్నారు. పసుపుతో చేసిన గౌరమ్మను బతుకమ్మలపై ఉంచి వాటిని ఒక్క చోట చేర్చి గుంపులు గుంపులుగా బతుకమ్మ పాటలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కుటుంబ బంధాల ప్రాముఖ్యతను చాటుతూ చప్పట్లతో మహిళలు పాడిన పాటలు ఆకట్టుకోగా బతుకమ్మ ఉత్సవాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ఇందిరమ్మ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, గాయత్రి అపార్ట్మెంట్, శాంతినగర్, గీతా మందిర్, రెడ్డి కాలనీ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మందడి రవీందర్రెడ్డి, కోదండ రామాలయం అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, బండారు నరసింహ, పండిత్ రెడ్డి, కిషోర్ రెడ్డి, కరుణాసాగర్ రెడ్డి, రంగారావు, రాజేష్, బెజ్జం నాగరాజు, మారుతి, వెంకటరెడ్డి, మొబైల్ సీను, ఓరుగంటి శివ, పాదూరి సువర్ణ, మాధవి, పాండరమ్మ శ్రీదేవిలు పాల్గొన్నారు. అదేవిధంగా 30 వార్డు బంగారుగడ్డలో మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి చిరంజీవి, నూనె రవికుమార్. కవిత, రమణ, నాగమణి, స్రవంతి, రేణుక. సరిత, మనీ. లక్ష్మీ లు పాల్గొన్నారు. పట్టణంలోని 42 వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ చీదర్ల సత్యవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులు కుంటల్లో బతుకమ్మలు నిమజ్జనం చేశారు.

# సప్త వ్యసనాలు అంటే ఏమిటి?




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21సప్త వ్యసనాలు అంటే మనిషిని నాశనం చేసే ఏడు చెడు లక్షణాలు లేదా అలవాట్లు. ఈ వ్యసనాలకు బానిస అయితే మనిషి తన జీవితాన్ని కోల్పోయి, అధోగతి పాలవుతాడు. వీటి గురించి పురాణాల్లో, ఇతిహాసాల్లో వివరంగా చెప్పారు. నేడు%ూ% ఈ వ్యసనాలు కేవలం పురాతన కాలానికే పరిమితం కాకుండా, ఆధునిక సమాజంలో కూడా వాటి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పరస్త్రీ వ్యామోహం : తన భార్య కాకుండా ఇతర స్త్రీల పట్ల అవాంఛనీయమైన ఆసక్తి చూపడం. దీనికి నాడు %ూ%. రావణాసురుడు ఒక ముఖ్యమైన ఉదాహరణ. సీతను అపహరించి, తన వంశాన్ని, రాజ్యాన్ని మొత్తం నాశనం చేసుకున్నాడు. నేడు%ూ%. ఆధునిక కాలంలో, ఇది కేవలం శారీరక సంబంధాలకు మాత్రమే పరిమితం కాకుండా, సామాజిక మాధ్యమాల ద్వారా ఏర్పడే అవాంఛనీ యమైన సంబంధాలకు కూడా విస్తరించింది. దీనివల్ల అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. జూదం : డబ్బు, ఆస్తులు, గౌరవం వంటివి పందెం కాసి ఆడే ఆట. నాడు%ూ%. మహాభారతంలో ధర్మరాజు జూదం వల్ల రాజ్యాన్ని, తన సోదరులను, భార్యను కోల్పోయి అడవుల పాలయ్యాడు. నేడు%ూ% ఈ వ్యసనం ఆధునిక రూపం తీసుకుని ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, క్యాసినోలుగా రూపాంతరం చెందింది. మద్యపానం : మద్యం సేవించడం వల్ల మనిషి తన విచక్షణను కోల్పోయి, తప్పుడు నిర్ణయాలు తీసుకుంటాడు. నాడు%ూ% రాక్షసుల గురువు శుక్రాచార్యుడు ఈ వ్యసనం వల్ల తన శిష్యుడైన కచుడి ప్రాణాలను ప్రమాదంలో పడేసుకున్నాడు. నేడు%ూ% అధికంగా మద్యం సేవించడం వల్ల కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి సంఘటనలు ఎంతో మంది ప్రాణాలను బలిగొంటున్నాయి. వేట : జంతువులను వేటాడటం. ఇది పూర్వకాలంలో రాజుల వ్యసనంగా ఉండేది. నాడు ,,, దశరథ మహారాజు వేట కోసం వెళ్లి, తెలియకుండానే శ్రవణ కుమారుడిని చంపడం వల్ల తాను పుత్రవియోగంతో మరణించాడు. నేడు%ూ%. వేట ఆధునిక రూపం దాల్చి పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలుగా మారింది. జంతువులను వేటాడటం, అక్రమంగా అడవులను నరికేయడం, పర్యావరణ వ్యవస్థను నాశనం చేయడం వంటివి దీనిలో భాగం. వాక్పారుష్యం : అంటే కఠినంగా మాట్లాడటం : ఇతరులతో కఠినంగా, కటువుగా, దూషణలతో మాట్లాడటం. నాడు %ూ% దుర్యోధనుడు పాండవులను దుర్భాషలాడి ఎన్నో అనర్థాలను కొని తెచ్చుకున్నాడు. నేడు%ూ% ఇది సైబర్‌బుల్లింగ్, సోషల్ మీడియాలో ట్రోలింగ్, ఇతరులను కించపరుస్తూ మాట్లాడటం, బాడీ షేమింగ్ వంటివి ఆధునిక కాలంలో ఈ వ్యసనానికి ఉదాహరణలు. దండపారుష్యం :అధికంగా శిక్షించడం: చేసిన తప్పుకు మించి కఠినంగా శిక్షించడం. నాడు%ూ% ఇది కూడా దుర్యోధనుడి లక్షణమే. తన తాతగారిని, మేనమామలను బందిఖానాలో పెట్టి తీవ్రంగా ఇబ్బంది పెట్టాడు. నేడు %ూ% అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అమాయకులను హింసించడం, పోలీసు కస్టడీలో హింస, కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులను అమానుషంగా వేధించడం వంటివి ఈ వ్యసనానికి ఆధునిక రూపాలు. అర్థదూషణం : ధన దుర్వినియోగం : కష్టపడి సంపాదించిన డబ్బును అనవసరమైన వాటికి, వ్యర్థంగా ఖర్చు చేయడం. ఇలా చేయడం వల్ల ఆర్థికంగా నష్టపోవడం, అప్పుల పాలవ్వడం వంటివి జరుగుతాయి. నేడు%ూ% డబ్బును అనవసరమైన విలాసాలకు, బ్రాండెటడెడ్ వస్తువుల కోసం విపరీతంగా ఖర్చు చేయడం ఈనాటి వ్యసనం. క్రెడిట్ కార్డుల వాడకం, ఆన్‌లైన్ షాపింగ్, విచ్చలవిడిగా అప్పులు చేయడం వల్ల ఆర్థిక సమస్యలు పెరిగిపోతున్నాయి. ఈ ఏడు వ్యసనాల నుంచి దూరంగా ఉంటేనే మనిషి జీవితంలో ప్రశాంతంగా, సుఖంగా ఉండగలడని మన శాస్త్రాలు చెబుతున్నాయి. ఇవి కాలంతోపాటు తమ రూపాన్ని మార్చుకుంటూ ఇప్పటికీ సమాజంలో తీవ్రమైన నష్టాలను కలిగిస్తున్నాయి. ఈ వ్యసనాల నుంచి దూరంగా ఉండాల్సిన అవసరం అప్పట్లో ఎంత ఉందో, ఇప్పుడు కూడా అంతే ఉంది.

**- తిరుమల శంకర్**

# మాటలంటే మాటలా!




మాటలదేముంది మాటలే కదా అని తేలికగా తీసిపారేయలేము. మాటలు కేవలం మాటలే కావచ్చు గాని, మాటలంటే మాటలు కాదు. లోకంలో మాటలు నేర్చిన జీవులు మనుషులే! తాము నేర్చిన మాటలను ఊసుపోక శుక పికాదులకు నేర్పించిన ఘనత కూడా మనుషులకే దక్కుతుంది గాని, అది వేరే విషయం. మాటల మహిమను వర్ణించాలంటే మాటలు చాలవు. మాటకారులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఇట్టే నెట్టుకొచ్చేయగలరు. అసాధ్యమనుకున్న పనులను చిటికెలో చక్కబెట్టగలరు. మాటకారులైన దౌత్యవేత్తలు మాటలతో యుద్ధాలను కూడా నివారించగలరు. మాటల మహత్తును ఒక పూర్వకవి ఇలా వర్ణించాడు: 'మాటల చేత దేవతలు మన్నన జేసి వరంబు లిత్తురా/ మాటల చేత భూపతులు మన్నన జేసి పురంబు లిత్తురా/ మాటల చేత మానినులు మన్నన జేసి మనంబు లిత్తురా/ మాటలు నేర్వకున్న నవమానము, న్యూనము, మానభంగమున్'. చక్కగా మాట్లాడటం చేతనైతే దేవతలనుబీ భూపతులనుబీ మానినులను సైతం మెప్పించి, వారి ద్వారా కోరిన ప్రయోజనాలు పొందడం సాధ్యమవుతుంది. సక్రమంగా మాట్లాడటం చేతగాకుంటే చీవాట్లు, శిక్షలు తప్పకపోవచ్చు. నలుగురిలోనూ నవ్వుల పాలయ్యే పరిస్థితులు కూడా తప్పకపోవచ్చు. మాటకారితనానికి మారుపేరుగా వెలిగిన మహానుభావులు చరిత్రలో చాలామంది ఉన్నారు. అక్బర్ ఆస్థానంలోని బీర్బల్, శ్రీకృష్ణదేవరాయల వారి ఆస్థానంలోని తెనాలి రామకృష్ణుడు వంటి వారు ఆ కోవలోకే వస్తారు. వారి మాటకారితనాన్ని ఇప్పటికీ జనాలు కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నారు. కొందరు ముక్తసరిగా మాట్లాడతారు. కొందరు ఆచి తూచి తూకం వేసినట్లుగా మాట్లాడతారు. కొందరు గలగలా ధారాళంగా మాట్లాడతారు. కొందరు రసజ్ఞులు సరసంగా మాట్లాడతారు. రసజ్ఞత బొత్తిగాలేని కొందరు విరసంగా మాట్లాడతారు. కొందరు నిష్ఠురంగా మాట్లాడతారు. 'నరుడు మదిలో దొంగ/ నాల్క బూతులబుంగ/ కడుగజాలదు గంగ' అన్నారు ఆరుద్ర. అదేం కర్మమోగాని కొందరు నోరు తెరిస్తే చాలు, బూతులతో మోత మోయిస్తారు. ఇటీవలి రాజకీయాల్లో ఇలాంటివారి వాగ్ధాటి విపరీతంగా మార్మోగుతోంది. కొందరు మాటలతోనే కోటలు కట్టేస్తుంటారు కొందరి మాటలు కోటలు దాటేస్తుంటాయి. అలాంటివారు రాజకీయాల్లో అమోఘంగా రాణిస్తుంటారు. 'ఏదైనా సభలో ఆశువుగా మాట్లాడటానికి ముందు నేను కనీసం మూడువారాల పాటు సాధన చేస్తాను' అని చెప్పుకున్న మార్క్ ట్వేన్ మన రాజకీయ నాయక దిగ్గజాల ముందు ఎంతటి అర్భకుడో కదా పాపం! మన రాజకీయ నాయకులు అంత శ్రమ లేకుండానే, ఎంత పెద్ద బహిరంగ సభలోనైనా గంటల కొద్దీ ఏకధాటిగా ప్రసంగించగలరు. రాజకీయరంగంలోనే కాదు, సాహితీ రంగంలోనూ, ఆధ్యాత్మిక ప్రవచన రంగంలోనూ ఇలాంటి అనర్గళ వాక్ప్రతిభాసంపన్నులు తారసపడుతుంటారు. మాటలు రకరకాలు. మనుషుల్లో ఎన్ని రకాలో మాటలు కూడా అన్ని రకాలు. హితవైన మాటలు, మధురమైన మాటలు, కల్లబొల్లి మాటలు, సరళమైన మాటలు, పరుషమైన మాటలు, దుందుడుకు మాటలు, ముతక మాటలు, నాజూకు మాటలు, చమత్కారం మాటలు, వెటకారం మాటలు%--% చెప్పుకుంటూ పోతే జాబితా చేంతాడంతవుతుంది. మనది ప్రజాస్వామ్యం. అందువల్ల మనకు మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంది. మన రాజ్యాంగం ప్రకారం 'వాక్స్వాతంత్ర్యం' మన ప్రాథమిక హక్కుల్లో ఒకటి. దురదృష్టవశాత్తు జనాలు అతిగా దుర్వినియోగం చేసుకునే హక్కు కూడా ఇదే! 'ప్రజలు వాక్స్వాతంత్ర్యాన్ని ఎందుకు కోరుకుంటారంటే, దాన్ని ఆలోచనా స్వాతంత్ర్యానికి ప్రత్యామ్నాయంగా భావిస్తారు. ఆలోచనా స్వాతంత్ర్యాన్ని దాదాపుగా వారు ఎప్పుడూ ఉపయోగించుకోరు' అని డేనిష్ కవి, తత్త్వవేత్త సోరెన్ కీర్కెగార్డ్ వాక్స్వాతంత్ర్యాభిలాష వెనుకనున్న మతలబును రెండు శతాబ్దాల కిందటే తేటతెల్లం చేసేశాడు. మాటలు నోటి ద్వారా వెలువడతాయి. అంతమాత్రాన మాట్లాడటానికి నోరు మాత్రమే ఉంటే సరిపోదు. మాట్లాడటానికి ఆలోచన అవసరం. అనాలోచితంగా మాట్లాడే మాటలు ఒక్కోసారి చిక్కుల్లోకి నెడతాయి. 'వివేకవంతులు తమ మాటలను ఆలోచనలతో జల్లెడ పడతారు' అన్నాడు బుద్ధుడు. కాకపోతే సమాజంలో వివేకవంతుల సంఖ్య ఎప్పుడూ పరిమితమే! అరకొర జ్ఞానంతో అల్లాడే వాక్యూరులు వినేవాళ్లను వెర్రిగొర్రెల్లా లెక్కగట్టి చేటభారతాలు చెప్పుకుంటూ పోతారు. వారి వాక్స్వాతంత్ర్యాన్ని ఎవరూ హరించలేరు గాని, అమెరికా మాజీ ప్రధాన న్యాయమూర్తి వారెన్ ఇ బర్గర్ అన్నట్లుగా 'వాక్స్వాతంత్ర్యంలో శ్రవణ స్వాతంత్ర్యం కూడా మిళితమై ఉంటుంది' అనే వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పుడే వాక్స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోగలుగుతాం. మనకు బహుభాషా పరిజ్ఞానం ఉంటే ఉండవచ్చుబీ అపారమైన పదసంపద ఉండవచ్చుబీ అనర్గళ వాగ్ధార ఉండవచ్చు. అంతమాత్రాన అనాలోచితంగా నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతూ పోతే శృంగభంగం తప్పదు. అసలే ఇది మనోభావాల కాలం. ఏ మాట ఎలాంటి విపరిణామాలకు దారితీస్తుందో అనేదానిపై కనీసమైన అంచనా మాట్లాడే ముందే ఉండాలి. ఎంతటి భాషా వేత్తలయినా మాటలను ఆచి తూచి ఉపయోగించాలి. మాటల గురించి ఇన్ని మాటలు ఎందుకంటే, 'ఆది నుంచి ఆకాశం మూగది/ అనాదిగా తల్లి ధరణి మూగది/ నడుమ వచ్చి ఉరుముతాయి మబ్బులు/ నడమంత్రపు మనుషులకే మాటలు%--% ఇన్ని మాటలు' అని సెలవిచ్చారు వేటూరి. అదీ సంగతి. మరి మాటలంటే మాటలా!



# చైనా కొత్త ఎత్తులు

ప్రపంచమంతా కొత్తగా రాజుకున్న ఇజ్రాయెల్ - గాజా లడాయిపై దృష్టి కేంద్రీకరిస్తున్న తరుణంలో చడీచప్పుడూ లేకుండా చైనా పావులు కదిపింది. మన సన్నిహిత దేశాలైన భూటాన్, శ్రీలంకలతో ఒప్పందాలు కుదుర్చుకుని మనల్ని ఇరకాటంలో పడేసింది. చైనాలో పర్యటించిన భూటాన్ విదేశాంగమంత్రి తాండీ దోర్జీతో చైనా ఉప విదేశాంగమంత్రి సన్ వీ డాంగ్ సంప్రదింపులు జరిపి ఇరుదేశాల సరిహద్దు వివాదాన్నీ పరిష్కరించుకోవటానికి ఉమ్మడి సాంకేతిక నిపుణుల బృందం ఏర్పాటుకు అవగాహన కుదుర్చుకున్నారు. రెండు దేశాల మధ్యా దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసు కోవాలని కూడా నిర్ణయించుకున్నారు. అటు శ్రీలంక అధ్యక్షుడు విక్రమసింఘే కూడా చైనా సందర్శించి ఆ దేశం తలపెట్టిన బృహత్తర ప్రాజెక్టు బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ)లో తమ దేశం పాలుపంచుకుంటుందని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై త్వరలో సంతకాలవుతాయని సంయుక్త ప్రకటనలో తెలిపారు. భూటాన్, శ్రీలంక రెండూ సార్వభౌమాధి కారం వున్న దేశాలు. తమ ప్రయోజనాలకు తగినట్టు అవి నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ ఆ ఒప్పందాల పర్యవసానాలు భారత్ భద్రతతో ముడిపడివుండటం మనల్ని కలవరపరిచే అంశం. శ్రీలంక మాటెలావున్నా భూటాన్‌తో మనకు ప్రత్యేక అనుబంధం వుంది. 2007 వరకూ భూటాన్‌తో వున్న స్నేహ ఒడంబడిక ప్రకారం మన దేశం ఆమోదించిన 21 దేశాలతో మాత్రమే అది దౌత్య సంబంధాలు ఏర్పర్చుకునేది. యూపీఏ హయాంలో ఈ ఒప్పందం గడువు ముగిసినా మన దేశం చొరవ తీసుకోకపోవటం, ఈలోగా ఆ ఒప్పందం కింద భూటాన్‌కి అప్పటివరకూ ఇచ్చే సబ్సిడీలు ఆగిపోవటం సమస్యలకు దారితీసింది. ఆ దేశంలో ఒక్కసారిగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పోయాయి. వాస్తవానికి భూటాన్ ఉత్తర సరిహద్దులో వున్న చంబీలోయ ప్రాంతాన్ని తమకు ధారాదత్తం చేయమని చైనా కోరినా అది భారత్ భద్రతకు సమస్యలు తెచ్చిపెడుతుందన్న ఏకైక కారణంతో భూటాన్ తిరస్కరించింది. 2005లో భూటాన్ రాజు ఐచ్ఛికంగా రాచరిక ఆధిప త్యాన్ని వదులుకుని రాజ్యాంగబద్ధ పాలనకు బాటలు పరిచారు. అటు తర్వాత నుంచి భూటాన్ ఆలోచన మారింది. దేశానికి గరిష్ఠంగా మేలు చేసే విదేశాంగ విధానం అనుసరించాలన్న అభి ప్రాయం బలపడింది. అలాగని 2017లో డోక్లామ్‌లో చైనాతో వివాదం తలెత్తినప్పుడు భూటాన్ మన సాయమే తీసుకుంది. అయితే మన దేశం మరింత సాన్నిహిత్యంగా మెలిగివుంటే అది చైనా వైపు చూసేది కాదు. డోక్లామ్‌కు దగ్గరలో చైనా భూగర్భ గిడ్డంగుల్ని నిర్మిస్తోందని అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ మన దేశాన్ని నిరుడు హెచ్చరించింది. అలాగే అక్కడికి సమీపంలో ఒకటి రెండు గ్రామాలను సృష్టించి ప్రజలను తరలించిందన్న వార్తలొచ్చాయి. డోక్లామ్ ప్రాంతం భారత్%--% భూటాన్%--% చైనా సరిహద్దుల కూడలి. అలాంటిచోట చైనా రోడ్డు నిర్మాణానికి పూనుకోవటం వల్ల 2017లో వివాదం తలెత్తింది. మన దేశం గట్టిగా అభ్యంతరాలు తెలపటంతో చైనా వెనక్కు తగ్గింది. కానీ ఆనాటి నుంచీ భూటాన్‌ను బుజ్జగించే ప్రయత్నాలు అది చేస్తూనేవుంది. ఒకపక్క మనతో వాస్తవాధీన రేఖ వద్ద ఏర్పడ్డ వివాదాల పరిష్కారానికి ఏ మాత్రం సిద్ధపడకుండా, చర్చల పేరుతో కాలయాపన భూటాన్‌తో మాత్రం సన్నిహితం కావటానికి చైనా ప్రయత్నించటంలోని ఉద్దేశాలు గ్రహించటం పెద్ద కష్టం కాదు. ఇటు శ్రీలంక సైతం మన అభ్యంతరాలను బేఖాతరు చేసి బీఆర్ఐ ప్రాజెక్టులో పాలుపంచు కునేందుకే నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరు పక్షాలూ అంగీకరించాయి. హిందూ మహా సముద్ర ప్రాంతంలో మనల్ని దెబ్బతీసేందుకు మనకు సన్నిహితంగా వుండే దేశాలను రుణాలతో, భారీ ప్రాజెక్టులతో తనవైపు తిప్పుకునే చైనా ప్రయ త్నాలు ఈనాటివి కాదు. భారీ నౌకాశ్రయాలు, రహదారులు, విమానాశ్రయాలు నిర్మించేందుకు తమ ఎగ్జిమ్ బ్యాంకు ద్వారా చైనా అందించిన రుణాలు లంకను కుంగదీశాయి. విదేశీ మారకద్రవ్యం నిల్వలు చూస్తుండగానే అడుగంటాయి. దేశ ఆర్థిక వ్యవస్థ గుల్లయింది. ధరలు పెరిగిపోవటం, నిత్యావసరాల కొరత ఏర్పడటం పర్యవసానంగా నిరుడు తీవ్ర నిరసనలు పెల్లుబికి రాజపక్స సోద రులు, వారి కుటుంబసభ్యులు దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో మన దేశం శ్రీలంకకు తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకుంది. బీఆర్ఐ ప్రాజెక్టుకు అంగీకరించి, చైనా ఇస్తున్న రుణాలకు ఆమోదముద్ర వేస్తే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందని ఈనెల 11న కొలంబోలో జరిగిన హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల సదస్సు సందర్భంగా మన విదేశాంగమంత్రి జైశంకర్ హెచ్చరించారు. నిరుడు దేశంలో సంక్షోభం తలెత్తినప్పుడు అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర 20 దేశాలున్న పారిస్ క్లబ్‌తో పాటు మన దేశం కూడా శ్రీలంకకు ఒక షరతు పెట్టింది. రుణాల చెల్లింపులో ఒకే విధమైన నిబంధనలు అనుసరించాలని, ద్వైపాక్షిక ఒప్పందం పేరుతో ఎవరికీ వెసులు బాటు ఇవ్వరాదని తెలిపాయి. అయినా చైనా విషయంలో అందుకు భిన్నమైన మార్గాన్ని శ్రీలంక ఎంచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశం జాగ్రత్తగా అడుగులేయాలి. మన వ్యూహాత్మక ప్రయోజనాలను దెబ్బతీసే రీతిలో చైనాతో ఒప్పందాలు కుదుర్చుకొనరాదని శ్రీలంక, భూటాన్‌లకు నచ్చజెప్పాలి. ఏ కారణాలు వారిని చైనా వైపు మొగ్గు చూపేందుకు దారితీస్తున్నాయో గ్రహించి మనవైపు ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకోవాలి. సకాలంలో సరైన కార్యాచరణకు పూనుకుంటే మనకు సానుకూల వాతావరణం ఏర్పడటం పెద్ద కష్టం కాదు.

# ఖతార్ 'మరణ' మృదంగం!



గల్ఫ్ దేశాల్లో పనిచేయటం కత్తిమీది సాము. అక్కడ అమలయ్యే చట్టాలు, న్యాయవ్యవస్థ తీరు తెన్నులు భిన్నమైనవి. కనుక ఉపాధి కోసం వెళ్లినవారు ఎంతో జాగురూకతతో వుంటారు. అందువల్లే ఆ దేశాల్లో ఒకటైన ఖతార్‌లో అల్ దహ్రా గ్లోబల్ అనే ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న మన నావికాదళ మాజీ అధికారులు ఎనిమిది మంది గూఢచర్యం ఆరోపణల సాలెగూటిలో చిక్కుకోవటం, అక్కడి న్యాయస్థానం గురువారం వారికి మరణదండన విధించటం అందరినీ కలవరపెట్టింది. వాస్తవానికి గూఢచర్యం ఆరోపణలున్నాయని మీడియాలో కథనాలు రావటం మినహా అధికారికంగా ఖతార్ ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఖతార్‌తో నిరుడు ఆగస్టు నుంచి సంప్రదింపులు జరుపుతూ, వారి విడుదలకు కృషి చేస్తున్న మన విదేశాంగ శాఖ కూడా ఏమీ చెప్పలేదు. న్యాయస్థానంలో విచారణ సరేసరి. అంతా గోప్యంగా ముగిసిపోయింది. మరణశిక్ష పడినవారు సాధారణ వ్యక్తులు కాదు. మన నావికాదళంలో పనిచేసినన్నాళ్లూ తమ సత్తా చాటినవారు. వీరిలో తెలుగువారైన సుగుణాకర్ పాకాల కమాండర్ స్థాయిలో పనిచేసి రిటైరయ్యారు. తన సర్వీసు కాలంలో రెండుసార్లు నావికాదళ నౌక ఐఎన్ఎస్ తరంగిణిపై ఒంటరిగా వెళ్లి భూమధ్య రేఖప్రాంతంలో అట్లాంటిక్, పసిఫిక్ మహా సము ద్రాలను దాటివచ్చినవారు. ఇతరులు కూడా నావికాదళ విభాగాల్లో నిపుణులు, లబ్ధ ప్రతిష్టులు. ఒక సందర్భంలో అందరినీ స్వదేశం వెళ్లేందుకు సిద్ధంగా వుండమని చెప్పిన ఖతార్ అధికారులు అంత లోనే నిర్ణయం మార్చుకున్నారని అంటున్నారు. వీరు పని చేసిన అల్ దహ్రా గ్లోబల్ సంస్థ నిర్వాహకులను కూడా అరెస్టు చేసిన ఖతార్ అధికారులు రెండు నెలలకే వారిపై ఎలాంటి విచారణ లేకుండా విడుదల చేశారు. మరి భారతీయుల విషయంలో ఈ వివక్ష ఎందుకో అర్థం కాని విషయం. ఇటలీ నుంచి ఖతార్ సమకూర్చుకున్న యు 212 జలాంతర్గామిపై ఆ దేశ నావికాదళ సిబ్బందికి శిక్షణ ఇచ్చే పనిలో ఉన్నప్పుడు హఠాత్తుగా వీరిని అరెస్టు చేశారంటున్నారు. ఆ జలాంత ర్గామి సాంకేతిక వివరాలను ఇజ్రాయెల్‌కు చేరేశారన్నది ప్రధాన అభియోగమని చెబుతున్నారు. నేరారోపణలు ఎదుర్కొన్నవారికి న్యాయసహాయం లభించిందా... అసలు వారిపై వున్న ఆరో పణలు ఏమిటన్నది వెల్లడి కాలేదు. కనీసం కుటుంబ సభ్యులకైనా ఆ వివరాలు అందించారా లేదా అన్నది అనుమానమే. సాధారణంగా గూఢచర్యం కేసుల్లో ప్రభుత్వాలు ఎక్కడలేని గోప్యతా పాటి స్తాయి. ఇందువల్ల అటు ముద్దాయిలకు అన్యాయం జరగటంతోపాటు ఆ దేశానికి కూడా అంత ర్జాతీయంగా చెడ్డపేరొస్తుంది. ఖతార్‌కు ఈ విషయాలు తెలిసేవుండాలి. ఖతార్‌తో వున్న ద్వైపాక్షిక సంబంధాలను వినియోగించుకుని వీరందరి విడుదలకూ మన దేశం చేసిన ప్రయత్నాలను ఆ దేశం వమ్ముచేసింది. అక్కడి మీడియా సంస్థలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టు ఈ కేసు లొసుగులను ఎత్తి చూపుతూ రాసిన కథనం తమ జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్నదని ఆగ్రహించి ఆమెను సైతం అరెస్టు చేయటానికి ఖతార్ అధికారులు ప్రయత్నించారని ఒక ఆంగ్ల దినపత్రికలో ఇటీవలే కథనం వెలువడింది. దీనిపై ముందుగా ఉప్పందటంతో ఆ జర్నలిస్టు, అక్కడ వేరే ఉద్యోగం చేస్తున్న ఆమె భర్త హుటాహుటీన ఆ దేశం విడిచి భారత్ వచ్చారని ఆ కథనం తెలిపింది. ఈ కేసుపై మొత్తంగా ఏడు వాయిదాల్లో విచారణ జరిగిందని చెబుతున్నారుగానీ, దాని తీరుతెన్నులెలా వున్నాయో జర్నలిస్టుకు ఎదురైన చేదు అనుభవమే తేటతెల్లం చేస్తోంది. ఆరోపణలొచ్చినంత మాత్రాన అన్నీ నిజమైపోవని ఖతార్‌కు తెలియదనుకోలేం. ఎందుకంటే ఆ దేశానికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయంటూ ఆరేళ్ల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) నుంచి దాన్ని సౌదీ అరేబియా సాగనంపింది. కానీ చివరికి మళ్లీ ఖతార్‌తో సంధి కుదుర్చుకోక తప్పలేదు. ఉగ్రవాదులుగా ముద్రపడిన తాలిబన్‌లకు ఆశ్రయం ఇచ్చి, వారితో అమె రికా చర్చలు జరిపేలా చేయటంలో ఖతార్ విజయం సాధించింది. ఇప్పుడు ఇజ్రాయెల్‌లో చొరబడి ఆ దేశ పౌరులను కాల్చిచంపి, అనేకమందిని బందీలుగా పట్టుకున్న హమాస్‌కు సైతం ఖతార్‌లో కార్యాలయం వుంది. ఖతార్ మధ్యవర్తిత్వంతోనే హమాస్ తీవ్రవాదులు బందీల్లో ఇద్దరు అమెరికన్ పౌరులను విడుదల చేశారు కూడా. వీటన్నిటినీ చూపి ఖతార్‌ను ఉగ్రవాద దేశంగా పరిగణించాల్సిన అవసరం లేదు. గల్ఫ్ దేశాల్లో ఖతార్ చూడటానికి చిన్న దేశమే కావొచ్చుగానీ, దానికుండే సహజ వనరులు అపారమైనవి. దాని తలసరి ఆదాయం చాలా ఎక్కువ. ఖతర్‌కూ, ఇరాన్‌కూ మధ్య సముద్ర జలాల్లో అపారమైన సహజవాయు నిక్షేపాలున్నాయి. అందుకే ఆ దేశంతో ఖతార్‌కు స్నేహ సంబంధాలున్నాయి. ఇతర గల్ఫ్ దేశాల తీరు ఇందుకు భిన్నం. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరణశిక్ష పడినవారికి 2015లో భారత్%--%ఖతార్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ఒక ఆశాకిరణం. దాని ప్రకారం యావజ్జీవ శిక్ష పడినవారిని స్వదేశంలో శిక్ష అనుభవించటానికి వీలుగా వెనక్కిపంపే వీలుంటుంది. ప్రస్తుతం మరణశిక్ష పడిన ఎనిమిదిమందీ ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకుంటే వారిని నిర్దోషులుగా విడుదల చేయొచ్చు. కనీసం దాన్ని యావజ్జీవ శిక్షగా మార్చే అవకాశం వుంటుంది. అదే గనుక జరిగితే 2015 ఒప్పందం కింద వీరిని భారత్ పంపే వీలుంటుంది. ఏదేమైనా ఈ వ్యవహారం మన దౌత్య నైపుణ్యానికి పెద్ద పరీక్ష. గత తొమ్మిది నెలలుగా తెరవెనక సాగించిన యత్నాలు పెద్దగా ఫలించలేదు. కనీసం ఇకముందైనా ఖతార్‌ను ఒప్పించటంలో, అది సహేతుకంగా వ్యవహరించేలా చేయటంలో మన ప్రభుత్వం విజయం సాధించాలని ఆశించాలి.

# గణాంకాలు చెప్పే నిజాలు!

సరైన ప్రాతిపదికలు ఎంచుకుని, శాస్త్రీయ విధానంలో నమూనాలు రూపొందించుకుని వాటి ఆధారంగా సర్వే చేయాలేగానీ గణాంకాలెప్పుడూ అబద్ధం చెప్పవు. అలాగే అవి అన్నిసార్లూ పాలకులను రంజింపజేయలేవు. అప్పుడప్పుడు మిశ్రమ ఫలితాలు కూడా తప్పకపోవచ్చు. వెల్లడైన అంశాల్లోని వాస్తవాలను గుర్తించి వాటిని సరిచేసేందుకు అవసరమైన విధానాలను రూపొందించగలిగితే స్థితిగతులు మెరుగుపడతాయి. మనను చిన్నబుచ్చటానికే, ప్రతిష్ఠ దెబ్బతీసేందుకే ఇలాంటి గణాంకాలు అందిస్తున్నారని కొట్టిపారేస్తే అందువల్ల ప్రయోజనం ఉండదు. తాజాగా 2023కి సంబంధించిన అంచనాలతో ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ) విడుదల చేసిన నివేదిక వెలువరించిన గణాంకాలు మనకు ఏక కాలంలో అటు సంతోషాన్నీ, ఇటు నిరాశనూ కూడా కలిగిస్తుండగా... ప్రపంచ బ్యాంకు నివేదిక ఓ విధంగా భయపెడుతోంది. ఓఈసీడీ నివేదిక ప్రకారం సంపన్న రాజ్యాలకు అంతక్రితం కన్నా 2021, 2022 సంవత్సరాల్లో వలసలు బాగా పెరిగాయి. ఇందుకు ఉక్రెయిన్ యుద్ధం చాలావరకూ దోహదపడి వుండొచ్చు. ఆ దేశం నుంచి పెద్ద సంఖ్యలో శరణార్థులు యూరోప్ దేశాలకు వలసపోయారు. అలాగే 2020లో ప్రతి దేశమూ సరిహద్దులు మూసి వేయటంతో వలసలు దాదాపుగా నిలిచిపోయాయి గనుక దాంతో పోలిస్తే వలసలు పెరిగి వుండొచ్చు. అయితే స్థూలంగా చూస్తే వలసలు పెరిగాయి. అదే సమయంలో ఆ వలసల్లో మహిళల శాతం కూడా పెరిగింది. నిరుడు మన దేశం నుంచే వలసలు అధికంగా వున్నాయని నివేదిక సారాంశం. ఉన్నత విద్యకోసం వెళ్లేవారిని మినహాయించి కేవలం ఉపాధి కోసం వెళుతున్నవారినే లెక్కేస్తే భారత్ నుంచి ఈసారి ఎక్కువమంది ఉద్యోగార్థులు వెళ్లారని ఆ నివేదిక వివరిస్తోంది. ఓఈసీడీలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలు సహా 38 సంపన్న దేశాలకు సభ్యత్వం వుంది. ఈ దేశాలకు 2021-22 మధ్య పదిలక్షల మంది వివిధ దేశాల నుంచి వలస రాగా అందులో 4.07 లక్షల మంది మన పౌరులు. ఉన్నత విద్య కోసం వెళ్లేవారిలో భారత్ రెండో స్థానంలో వుంది. మన దేశం నుంచి ఈ కేటగిరీలో 4.24 లక్షలమంది వుండగా, చైనా 8.85 లక్షలతో అగ్రభాగాన వుంది. అటు ఉపాధి కోసమైనా, ఇటు విద్యార్జన కోసమైనా అత్యధికులు ఎంచుకుంటున్నది అమెరికా, ఆస్ట్రే లియా, కెనడా దేశాలేనని నివేదిక వెల్లడిస్తోంది. ఈ వలసల గణాంకాలు గమనిస్తే అంతర్జాతీయంగా వుండే తీవ్ర పోటీని తట్టుకుని మన దేశం నుంచి ఎక్కువమంది ఉపాధి అవకాశాలను గెల్చు కుంటున్నారని తెలుస్తుంది. విదేశాలకు వెళ్లినవారు తమ కుటుంబాలకు పంపే నగదు నిరుడు బాగా పెరిగింది. ఆ ఏడాది 11,100 కోట్ల డాలర్లు భారత్‌కు విదేశాల నుంచి వచ్చిందని అంచనా. ఇది దేశ జీడీపీలో 3.3 శాతం.



అంతేకాదు... ప్రపంచ దేశాలన్నిటిలో చాలా అధికం. ఈ నగదులో 36 శాతం అమెరికా, బ్రిటన్, సింగపూర్‌ల నుంచి వచ్చిందేనని గణాంకాలు చెబుతున్నాయి. దీన్నిబట్టే భారత్‌కూ, అభివృద్ధి చెందిన దేశాలకూ సంబంధ బాంధవ్యాలు ఎంత పెరిగాయో తెలుస్తున్నది. అటు విద్యారంగాన్ని గమనిస్తే ఉన్నత చదువుల కోసం పిల్లలను విదేశాలకు పంపే తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతున్నదని అర్థమవుతుంది. ఈ విషయంలో లింగ వివక్ష కూడా తగ్గిందని ఓఈసీడీ నివేదిక వివరిస్తోంది. విదేశాల్లో చదువుకొనేందుకు వెళ్లేవారు అంతక్రితంతో పోలిస్తే రెట్టింపు పెరిగారని గణాంకాలు చెబుతున్నాయి. అంతర్జాతీయంగా ఉపాధి కోసమైనా, విద్య కోసమైనా వెళ్లేవారు పెరగటం మనవాళ్ల సత్తాను చాటుతోంది. ఎందుకంటే ప్రత్యేక నైపుణ్యాలుంటే తప్ప ఇదంతా సాధ్యం కాదు. అయితే ఇదే సమయంలో మన దేశంలో అటువంటి నిపుణులకు తగిన అవకాశాలు లేవన్న చేదు వాస్తవం వెల్లడవుతోంది. తగిన ఉపాధి, మంచి వేతనాలు లభించినప్పుడు వాటిని వదులు కుని ఎవరూ అయినవారికి దూరంగా పరాయి దేశాలకు వలస వెళ్లాలనుకోరు. వెళ్తున్నారంటే అలాంటివారికి తగిన ఉపాధి అవకాశాలు చూపలేకపోతున్నామని, మెరుగైన వేతనాలు ఇవ్వలేకపోతున్నా మని అర్థం. ఆ నైపుణ్యాలను మన దేశాభివృద్ధికి వినియోగించలేకపోతు న్నామని, తగిన శ్రద్ధ పెట్ట డంలేదని గుర్తించాలి. ఈ సందర్భంలో ఈమధ్యే అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఇచ్చిన గణాంకాల ఆధారంగా రూపొందిన ప్రపంచ బ్యాంకు నివేదికను కూడా ప్రస్తావించుకోవాలి. నిరుడు మన ఇరుగుపొరుగు దేశాలతో పోలిస్తే భారత్‌లో నిరుద్యోగిత అధికంగా వున్నదని ఆ నివేదిక తెలిపింది. మన దేశ యువతలో నిరుద్యోగిత 23.22 శాతం వుంటే, పాకిస్తాన్ (11.3 శాతం),బంగ్లాదేశ్ (12.9 శాతం), ఆఖరికి భూటాన్ (14.4 శాతం)లతో మనకంటే దూరంగా వున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశం. విదేశాలకెళ్లేవారు పెరగటం గర్వపడాల్సిన విషయమేననటం లో సందేహం లేదు. ఉన్నత విద్యారంగంలో చూస్తే మన దేశంలో చాలా స్వల్ప సంఖ్యలో ఉన్నత శ్రేణి విద్యాసంస్థలున్నాయి. అవి కూడా వివిధ అంశాల్లో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు దీటుగా నిలబడలేకపోతున్నాయి. బోధనారంగ నిపుణులు కూడా అంతే. వారికి ఉన్నత విద్యాసంస్థల్లో అవకాశాలు లభించి తగిన వేతనాలు లభిస్తే ఇక్కడే ఉంటారు. అందువల్ల మన పిల్లల స్థితిగతులు మరింత మెరుగుపడతాయి. విదేశాల్లో విశ్వవిద్యాలయాలు ఇక్కడివారిని ఆకర్షించి భారీ మొత్తంలో వేతనాలిస్తుంటే మన సంస్థలు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఉపాధి విషయంలోనూ అంతే. తయారీ రంగ పరిశ్రమలను పెంచగలిగితే, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు మరింత మెరుగ్గా చేయూతనందించగలిగితే వలస పోయేవారి మేధస్సు పూర్తిగా ఇక్కడే వినియోగపడుతుంది.